# చంద్రబాబు ఏడాది పాలనపై సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం


హాలుకూరులో సన్మానం చేస్తున్న దృశ్యం

**అమరాపురం జులై 2 ప్రభాతవార్త.**

మండల పరిధిలో హాలుకూరు గ్రామం నందు సుపరిపాలనతో తొలి అడుగు అనే కార్యక్రమం పై ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు తెలియజేసే కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజులు ప్రారంభించారు. ఈ సందర్భంగా


కరపత్రాల పంపిణీ చేస్తున్న దృశ్యం

ముఖ్య అతిథులుగా క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, కో కన్వీనర్ చన్నప్ప, మార్కెట్ యాడ్ డైరెక్టర్ విరూపాక్ష, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, మారుతి ప్రసాద్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు, పంచాయితీ టిడిపి కన్వీనర్ ఆనంద్ తదితరుల సర్వక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ టిడిపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ , నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి హాలుకూరు నాగరాజు, మాజీ పంచాయితీ కన్వీనర్ చెన్న బసప్ప, డీలర్ హిమంత రాజు, మాజీ సర్పంచ్ ప్రకాష్, సుబ్బారావు, ఫీల్డ్ అసిస్టెంట్ ఓంకార్, ఐ టీడీపీ రఘు, వివేక్, ఈరన్న, రఘు,కాచి కుంట ఆనంద్, మంజునాథ్, నీలకంఠ తదిత రుల సమక్షంలో విచ్చేసిన ప్రముఖులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను తెలియజేయడంతో పాటు వారి సమస్యలను అక్కడికక్కడే మన టిడిపి ఆప్ద్వారా టిడిపికార్యాలయానికి పంపేకార్యక్రమాన్ని కూడా చేపట్టా రు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమంకోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు. అదేవిధంగా మడకశిర నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో మండల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# 31 లోపు పండ్ల మొక్కలు పెట్టే కార్యక్రమాన్ని పూర్తి చేయండి


మాట్లాడుతున్న ఏపిడి దృశ్యం

**అమరాపురం జూలై 2 ప్రభాతవార్త**

మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ సమీక్ష సమావేశం ఏపీడి లక్ష్మీనారాయణ, ఏపీవో శివన్న ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఏపీడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలోనూ ఉపాధి హామీ కూలీలను పెంచాలని, పండ్ల తోటలపెంపకం పై రైతులకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈనెల 15వ తేదీలోపు పండ్లతోటల పెంపకంపై గుంతలుతీసే కార్యక్రమాన్ని పూర్తిచేసి, ఈనెల 31వ తేదీ లోపు మొక్కలు పెట్టే కార్యక్రమాన్ని కూడా పూర్తి చేయాలని సూచించారు. కంపోసిట్ .ఫీట్ సో ఫిట్స్ ఫారం ఫండ్స్ అప్డేట్స్ తదితర వాటిపై ప్రత్యక్ష సమీక్ష నిర్వహించినట్లు ఏపీవో శివన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఈ జగదీష్, టెక్నికల్ అసిస్టెంట్లు సుకూర్, వసంత లక్ష్మి, వెంకటప్ప,క్షేత్ర సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు జయరంగప్ప హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# పంట విత్తడానికి ముందు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేయాలి

**వజ్రకరూరు జూలై 2 ప్రభాతవార్త**


పొలంలో రైతులకు సలహాలు, సూచనలు ఇస్తున్న వ్యవసాయ అధికారులు

విత్తనం విత్తడానికి ముందు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని ఏడిఏ సత్యనారాయణ రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని రాగులపాడు గ్రామంలోపొలం పిలిచింది కార్యక్రమాన్ని నిర్వహించారు. వేరుశనగ విత్తడానికి ముందు ట్రైకోడెర్మా విరిడితో విత్తనశుద్ధి చేసుకోవాలన్నారు. పొలంలో అక్కడక్కడ ఆముదం పంటను ఎరపంటగా వేయడంవల్ల లద్దెపురుగుయొక్క ఉధృతిని తగ్గించవచ్చన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా జొన్న లేదా సజ్జ పంటలను పొలం చుట్టూ మూడు నుంచి నాలుగు వరుసలలో కంచె పంటగా వేయాలన్నారు. పైరు 35నుండి 40 రోజులకాలంలో ఎకరాకు 200 కేజీల జిప్సం వేయాలని అని సూచించారు. భూమి ఉన్న ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను సంబంధిత రైతు రైతుసేవకేంద్రాల్లో తప్పనిసరిగా నమోదుచేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుండివచ్చే ప్రతి పథకానికి ఈ గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు,శాస్త్రవేత్త వెంకటరమణ మండల వ్యవసాయఅధికారిమధుకర్, రైతుసేవకేంద్రం సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# హజరత్ మస్తాన్ వల్లి దర్గా కమిటీ ఎన్నికలకు ఓటరు నమోదు చేసుకోండి

**అర్హులైన ప్రతి ముస్లిం జూలై 21 లోపు ఓటర్ నమోదు**

**కొత్తచెరువు జులై 2 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొత్త చెరువులో గల హజరత్ మస్తాన్ వలి దర్గా వక్ఫ్ ఆస్తుల నిర్వహణ కొరకు దర్గా కమిటీ ఎంపికకు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్క్ బోర్డు ఇన్స్పెక్టర్ తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వక్స్ బోర్డు వియజయవాడ వారు శ్రీ సత్య సాయి జిల్లా, ఇన్స్పెక్టర్ ఆడిటర్, వారికి అధికారం ఇస్తూ 25.06.2025, ద్వారా దర్గా హజ్రత్ మస్తాన్ వళి, జామియా మసీదు, ఈద్గా శ్మశాన వాటిక మరియు చోటీ మసీదు (జుమ్మా మసీదు) మరియు దాని సంబంధిత కదిలే మరియు స్థిర ఆస్తుల కు గాను మేనేజింగ్ కమిటీ ని ఏర్పాటు చేసిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గౌరవ హైకోర్టు యొక్క మధ్యంతర ఉత్తర్వుల మేరకు ఎన్నికలు అధికారం (Authorizatio) జారీ చేయబడినట్లు తెలియజేశారు. మైనారిటీస్ వెల్ఫేర్(వక్స్,III), 20.11.2009, ఆంధ్రప్రదేశ్ వర్క్ మేనేజింగ్ కమిటీ (రాజ్యాంగాలు, విదులు విదులు) నిబంధనలు, 2009, మరియు ఎక్స్ ఆక్ట్ 1995కి ప్రకారం దర్గా హజ్రత్ మస్తాన్ వలీ, జామియా మసీదు, ఈద్గా శ్మశాన వాటిక మరియు చోటి మస్జిద్ (జుమ్మా మసీదు) లకు నిర్వహణ కమిటీ ఏర్పాటు చేయడం కోసం ఎన్నికలను నిర్వహించడానికి అధికారం ఉందన్నారు. ఈ మేరకు కొత్తచెరువు గ్రామానికి చెందిన హజరత్ మస్తాన్ వలి దర్గా మరియు దర్గా మసీదు, జామియా మసీదు, జుమ్మా మజీద్ (చోటి మస్జిద్) లలో ముసల్లీలుగా నమోదు చేసుకోవడానికి కొత్తచెరువు గ్రామానికి చెందినవారై ఉండాలి ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డులతో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క ముస్లిం వ్యక్తి అర్హులన్నారు. ఓటరుగా నమోదు చేసుకునేవారు జూలై 3వ తేదీ నుండి జూలై 21వ తేదీ వరకు మూడు శుక్రవారంలపాటు సంబంధిత మసీదులలో ముసల్లీలుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

# నేడు మోపిడి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు



**-పాల్గొననున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్**

**ఉరవకొండ, జూలై 2 ప్రభాతవార్త**

ఉరవకొండ మండల పరిధిలోని మోపిడి గ్రామంలో గురువారం ఉదయం 10 గంటలకు జరిగే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొననున్నారు. బుధవారం ఈ మేరకు సమాచార పౌరసంబంధాలశాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

# కరేడు రైతులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలి

**-బీసీవై పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పవన్‌కుమార్**

**ఉరవకొండ, జూలై 2 ప్రభాతవార్త**


విలేఖరులతో మాట్లాడుతున్న పవన్‌కుమార్

కరేడు గ్రామ రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని భారత చైతన్య యవజన పార్టీ (బీసీవై) ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ పవన్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రైతులు తమ భూములను కాపాడుకోవాలని ఉద్యమం చేపడితే కేసులు పెట్టారన్నారు. గతంలో అమరావతి రైతులు ఉద్యమాలు చేయలేదా అప్పుడు ప్రోత్సహించినవారే ఇప్పుడు కేసులు పెట్టడం సరిందికాదన్నారు. వేలాది మంది రైతులు తమ ఆవేదనను తెలియజేస్తే ప్రభుత్వం కక్ష సాధింపుగా కేసులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం భారీ పరిశ్రమల కోసం వేలాది ఎకరాలను కట్టబెట్టాలని చూస్తుండటంతో గత్యంతరంలేని పరిస్థితుల్లో రైతులు స్వచ్ఛంధంగా ఉద్యమబాట పట్టారన్నారు. ప్రభుత్వం భూసేకరణకు ఏకపక్షంగా నోటిఫికేషన్ ఇవ్వడంతో తాము భూములను కోల్పోతామని బాధతో రైతులు ఆందోళనకు దిగారన్నారు. ప్రభుత్వం వాస్తవాలను గ్రహించి కేసులను ఉపసంహరించుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే రైతులకు న్యాయం జరిగేలా రైతులకు అండగా నిలవాలని హితవు పలికారు. ప్రభుత్వం బీసీవై వ్యవస్థాపకులు రామచంద్రయాదవ్, మరో 38 మందిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని పవన్‌కుమార్ డిమాండ్ చేశారు.

# ఏడాది పాలనపై ప్రతి ఇంటా హర్షం

**మడకశిర జూలై 02 ప్రభాతవార్త:**


ఏడాది పాలనలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని కల్లుమర్రి గ్రామ పంచాయతీ 234 బూత్లో మడకశిర శాసన సభ్యులు ఎమ్మెస్ రాజు తెలుగు దేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు సంక్షేమ కార్యక్రమాలు పథకాలగురించి అడిగి సరిగా అందుతున్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కల్లుమర్రి నాగరాజు బూత్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జి తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# విద్యుదాఘాతంతో ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌కు తీవ్ర గాయాలు

**-విద్యుత్ స్తంభం ఎక్కి వీధి దీపం సరిచేస్తుండగా ప్రమాదం**

**ఉరవకొండ, జూలై 2 ప్రభాతవార్త**


ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రైవేటు ఎలక్ట్రీషియన్ శ్రీరాములు

మండల పరిధిలోని వై.రాంపురం గ్రామంలో విద్యుదాఘాతానికి గురై గ్రామానికి చెందిన ప్రైవేటు ఎలక్ట్రీషియన్ శ్రీరాములు తీవ్రంగా గాయపడ్డారు. కొందరి సూచనలమేరకు బుధవారం ఉదయం ఆయన గ్రామంలోని విద్యుత్ స్తంభం ఎక్కి వీధి దీపానికి మరమ్మతులు చేస్తుండగా విద్యుత్ ప్రసరణ జరుగడంతో మంటలు చెలరేగి తీవ్రంగా గాయపడి స్తంభం పైనుండి కిందపడినట్లు స్థానికులద్వారా తెలిసింది. దీంతో స్థానికులు అతన్నిహుటాహుటిన ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికు తరలించగా ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఘటనపై విద్యుత్‌శాఖ అధికారులు ఆరా తీస్తున్నారు.

# రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

**గుంతకల్లు, జూలై 2 ప్రభాతవార్త**


విద్యార్థి బండి అకీరాకు చెక్కు అందచేస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులు

10వ తరగతిలో 500 మార్కులు సాధించిన విద్యార్థులకు రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. కమిటీ సభ్యులు రామకృష్ణనాయుడు, శ్రీనివాసులు, గోపాలరావు, విశ్రాంత మండల విద్యాధికారి చలపతిలు విద్యార్థులు బండి అకీరా, కె.సాయిచరణ్, పి.లోకేశ్వర్, కె.తేజశ్వినిలకు 10 వేల రూపాయల చొప్పున చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించి గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# కావలి పాలేగార్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**గుంతకల్లు, జూలై 2 ప్రభాతవార్త**


ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

కావలి పాలేగార్ల దొరవారి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వితంతు మహిళ కె.బి.వేంఘనకు బుధవారం ఆర్థిక సాయం అందించి వానవత్వం చాటుకున్నారు. ఇందులో భాగంగా 63,600 రూపాయల నగదు, మూడు ప్యాకెట్ల బియ్యం, జీవనోపాధికై కుట్టుమిషన్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు బాలకృష్ణ, మదన కమలరాజు, కరెంటు నాగరాజు, త్రిభువన్‌నాయుడులు మాట్లాడుతూ మేఘన చిన్న వయసులోనే భర్తను కోల్పోయి ఒక పాపను పోషించడానికి ఇబ్బంది పడుతుందన్న విషయం తెలుసుకొని ఆర్థిక సాయం అందించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తిలో ఇంటింటా తెలుగుదేశం

**గుత్తి, జూలై 2 ప్రభాతవార్త**


ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తనయుడు ఈశ్వర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు పార్టీ ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు ఇంటింటా కలియతిరిగారు. ముందుగా శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పిమ్మట ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 9వవార్డులో కార్యకర్తలు ఇంటింటా తిరిగారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పెన్షన్లు, తల్లికి వందనం, తదితర అంశాలను ప్రజలకు వివరించారు. త్వరలో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తదితర పథకాలను ప్రభుత్వం ప్రారంభించనున్నదని ఈశ్వర్ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ ఎంకె చౌదరి, వార్డు ఇన్‌చార్జ్ సుధాకర్, వేణుగోపాల్, మాజీ ఎంపిటిసి సంజన, రామాంజనేయులు, చికెన్ శీనా, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తిలో మున్సిపల్ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన

**గుత్తి, జూలై 2 ప్రభాతవార్త**


మున్సిపల్ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న దృశ్యం

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బుధవారం మున్సిపల్ ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ్య కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని పనికి తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజా, మురళి, సూర్యనారాయణ, రామాంజనేయులు, రవిశంకర్, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఉచితంగా మొక్కలను అందచేస్తాం

**గుత్తి, జూలై 2 ప్రభాతవార్త**

మండలంలోని రైతులకు ఉచితంగా మొక్కలను అందచేస్తామని ఫారెస్ట్ రేంజ్ అధికారి మధుబాబు తెలిపారు. ఫారెస్ట్ పరిధిలోని అనంతపురం రోడ్డులోని సత్యసాయి పంప్‌హౌస్ ఎదురుగా వున్న ఫారెస్టు వనశ్రీ నర్సరీలో జామ, మునగ, దానిమ్మ, బొప్పాయి, చింత, పనస, వేప, తవసి, కానుగ, బంకీర, ఫెల్టఫామ్, నారేప, రైన్ ట్రీ, టేకు, ఎర్ర సుంకేసర తదితర 15 రకాల మొక్కలు అందుబాటులో వున్నాయన్నారు. కావాల్సిన రైతులు తమ పట్టా పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌తో స్థానిక ఫారెస్ట్ కార్యాలయంలో సమర్పించి అనుమతులు పొందాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు.

# సైబర్‌నేరగాళ్ల చేతిలో మోసపోయిన బిసి కాలనీవాసులు

**గుత్తి, జూలై 2 ప్రభాతవార్త**

పట్టణంలోని బిసి కాలనీలోకి చెందిన పలువురు సైబర్‌నేరగాళ్ల చేతిలో మోసపోయారు. వివరాలు ఇలా వున్నాయి. ఆశావర్కర్లు, మాజీ వాలంటీర్లు, ఎఎన్ఎంలను ఆధారంగా చేసుకుని అగంతకులు ఫోన్‌కాల్ ద్వారా కాలనీకి చెందిన రవికుమార్ వద్ద నుండి 22 వేలు, కుళ్లాయప్ప వద్ద నుండి 15 వేలు, చంద్రకళ వద్ద నుండి 12 వేలు వసూలు చేసుకున్నారు. ఈ వ్యవహారంపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని అర్బన్ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సురేష్‌లు తెలిపారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ జయవర్ధన్‌రెడ్డికి సన్మానం

**గుంతకల్లు, జూలై 2 ప్రభాతవార్త**


డాక్టర్ జయవర్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

డాక్టర్స్ డే సందర్భంగా బుధవారం స్థానిక వేద ఆసుపత్రిలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్ జయవర్ధన్‌రెడ్డిని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్‌యాదవ్ మాట్లాడుతూ డాక్టర్లు కనిపించే దేవుళ్లతో సమానమన్నారు. ప్రధానంగా జయవర్ధన్‌రెడ్డి సేవలు ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో విశ్రాంత విద్యుత్ ఉద్యోగి చంద్రశేఖర్, నాయకులు పాండురంగ, మహబూబ్‌బాష, పాల్గొన్నారు.

# మండల వ్యవసాయ అధికారిగా బి.మాధురి.

**కనగానపల్లి జూలై 2 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మండల వ్యవసాయ కార్యాలయం నందు బుధవారం నూతన మండల వ్యవసాయ అధికారిగా బి. మాధురి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈమె కడప జిల్లా బద్వేల్ ఏ డి ఏ కార్యాలయంలో టెక్నికల్ ఆఫీసర్ పని చేస్తూ సాధారణ బదిలీలో భాగంగా ఇక్కడికి రావడం జరిగింది. ఇక్కడ పనిచేస్తున్న పూజారి కృష్ణకుమారి అనంతపురం జిల్లా కేంద్రంలోని భూసార పరీక్ష కేంద్రం కు బదిలీ అయ్యారు. నూతన ఏవో మాధురి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# గుడిబండ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**గుడిబండ జులై 2 ప్రభాతవార్త**


ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనరనప్ప ఆధ్వర్యంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షుడు మద్దనకుంటప్ప, లాయర్ శివకుమార్, షబ్బీర్ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేసి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ క్రమంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, దీపం పథకం,అన్నక్యాంటీన్లు, గుంతలు లేని రోడ్లు, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం వంటి అనేక సంక్షేమ పథకాలతో పాటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, అమరావతి నిర్మాణం వంటి పనులతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని కావున కూటమి ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలబడాలని కోరారు.ఈ కార్యక్రమంలో చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షుడు నిరంజన్,శ్రీరామప్ప, యూనిట్ ఇంచార్జీ జనార్దన్, వెంకటరమణ, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గంలో డివిజనల్ విజిలెన్స్ మానిటరింగ్ సమావేశం

**కళ్యాణదుర్గం టౌన్, జూలై 02, ప్రభాతవార్త**


సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయం నందు బుధవారం ఆర్డీవో వసంత బాబు ఆధ్వర్యంలో డివిజనల్ స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సంద ర్భంగా అధికారులు ప్రజల భద్రత మరియు సంక్షేమం, చట్టబద్ధత అభివృద్ధి అంశాలపై కమిటీ సభ్యులతో చర్చించారు. సమావేశంలో పలు సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అధికారులు సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవిబాబు, డిఎల్‌డిఓ నాగేశ్వరరావు, ఇతర మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఈనెల 5న జగన్నాథ రథయాత్ర


ప్రెస్ మీట్ లో మాట్లాడుతున్న ఇస్కాన్ ప్రతినిధులు

**హిందూపురం టౌన్ జూలై 02 ప్రభాతవార్త**

హిందూపురంలో ఈనెల 5వ తేదీన జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ ప్రతినిధులు తెలిపారు. బుధవారం హిందూపురంలోని ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జులై ఐదున జగన్నాథ రథయాత్ర 3:30 నుంచి ఏడు గంటల వరకు నిర్వహిస్తామని ఈ రథయాత్రలో ప్రవచనాలు భజనలు కీర్తనలు నిర్వహించడం జరుగుతుందని. 32 అడుగుల మహారథం బెంగళూరు నుంచి వస్తోందని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై జగన్నాథ రథయాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గోవింద చరణ్ దాస్, గోవర్ధన దారిదాస్, సప్తగిరి సత్యం, లక్ష్మీనారాయణ, రవిశంకర్, నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్యుడి జయంతిని విజయవంతం చేద్దాం


సుబ్బరాయుడు ఎరుకుల సంఘం మండల అధ్యక్షుడు

**కంబదూరు, జూలై 02, ప్రభాతవార్త**

ఏకలవ్యుడి జయంతిని విజయవంతం చేద్దామని కంబదూరు ఎరుకల సంఘం మండల అధ్యక్షుడు సుబ్బరాయుడు బుధవారం పిలుపునిచ్చారు. ఈనెల 6న నిర్వహించబోయే ఏకలవ్యుడి జయంతికి మండలంలోని ప్రతి ఒక్క ఎరుకుల సోదరులు తరలిరావాలని కోరారు. కావున ఈ విషయాన్ని గమనించి ప్రతి ఒక్కరు కంబదూరు మండల కేంద్రంలోని ఏకలవ్యుడి విగ్రహానికి నివాళులర్పించే కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు.

# శ్రీరాంరెడ్డి మంచినీటి పథకం కార్మికుల వేతనాలు చెల్లించే దాకా ఉద్యమం ఆగదు

**కళ్యాణదుర్గం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర**

**సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు**

**కళ్యాణదుర్గం, జూలై 2 ప్రభాతవార్త :**



శ్రీరామ్ రెడ్డి మంచినీటి పథకం కార్మికుల సమస్యలపై పాదయాత్ర ప్రారంభిస్తున్న సిపిఎం రాష్ట్ర నాయకులు ఓబులు, కార్మికులు

శ్రీరామ్ రెడ్డి మంచినీటి పథకం సరఫరా విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు కొన్ని విభాగాలలో రెండు మాసాలు మరికొన్ని విభాగాలలో ఆరుమాసాలు మరికొన్ని విభాగాలలో 18 మాసాలుగా జీతాలు చెల్లించకుండా వేధిస్తున్నారని జీతాలు వస్తే తప్ప కుటుంబం గడవని పరిస్థితిలోఉన్న కార్మికుల సమస్యలనుపరిష్కరించడంలో అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులు విఫలమవుతున్నారని కార్మికులకు జీతాలు చెల్లించే దాకా ఉద్యమం ఆగదని సిఐటియు కార్మిక సంఘం నాయకులు ఓబులు పేర్కొన్నారు. బుధవారం కళ్యాణదుర్గం పట్టణములోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి జిల్లాకలెక్టర్ కార్యాలయంవరకు పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీతాలు లేకుండా పనిచేస్తున్న కార్మికుల సేవలను గుర్తించడం లేదని జీతాలు చెల్లింపు కాంట్రాక్టు తీసుకున్న కాంట్రాక్టర్ జీతాలు చెల్లించడం లేదని, జీతాలతో పాటు సంవత్సరాల తరబడి పిఎఫ్ జమ చేయడం లేదని ఆరోపించారు. జీతాల కోసం 80 రోజులుగా శ్రీరామ్‌రెడ్డి మంత్రిపథకం కార్మికులు సమ్మె చేస్తుంటే అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. అధికారులు ప్రజాప్రతినిధులు, జీతాలు లేకుండా ఒక్క రోజైనా పని చేయగలరా అంటూ ప్రశ్నించారు. అందుకే మంచినీటి పథకం సరఫరా విభాగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యకు పరిష్కారంచూపేదాకా ఉద్యమంఆగదని, ఉద్యమంలో భాగంగానే కళ్యాణదుర్గం నుండి జిల్లాకలెక్టర్ కార్యాలయంవరకు పాదయాత్ర నిర్వహించి కలెక్టర్కు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు హనుమంతరాయుడు కార్మికులు పాల్గొన్నారు.

# మామిడి చెట్లను నరికిన గుర్తు తెలియని వ్యక్తులు


నరికి వేసిన మామిడి చెట్లు

**పుట్టపర్తి టౌన్, జులై 2, ప్రభాతవార్త**

మండల పరిధిలోని వెంగళమ్మ చెరువు గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు తన పొలంలోని మామిడి చెట్లు నరికి వేసినట్లు రైతు వీర నారాయణ తెలిపాడు. ఆయన తెలిపిన వివరాల మేరకు మంగళవారం రాత్రి ఎవరో 70 మామిడి చెట్లను నరికి వేశారన్నారు. తనకున్న ఐదు ఎకరాలలో మామిడి చెట్లు పెట్టి మూడేళ్లు అవుతోందని ఇంకా ఏడాది ఉంటే కాపుకు వచ్చేవని రైతు పేర్కొన్నారు. బాధితుడు బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి రూరల్ పోలీస్ స్టేషన్ లో ఈ మేరకు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా రైతు గత రెండు సంవత్సరాల క్రితం కూడా 30 చెట్లను కొందరు నరికి వేశారన్నారు. అప్పుడు కూడా పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. అప్పుడే పోలీసులు చర్యలు చేపట్టి ఉంటే ఈరోజు నష్టం జరిగేది కాదన్నారు. గ్రామంలోని రాము, లింగప్ప, లక్ష్మీనారాయణ అనే వ్యక్తులపై తనకు అనుమానం ఉందని రైతు తెలిపారు. జరిగిన నష్టం పై రైతు కుటుంబం కన్నీరు మున్నీరు అయ్యారు. ఇప్పటికైనా పోలీసులు కేసు నమోదు చేసుకుని దోషులను కఠినంగా శిక్షించాలని ఆ రైతు కోరారు.

05ATP02_05ATP02.qxd 02-07-2025 PM 11:11 Page 1



## అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

**-టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్‌నాయుడు**



ప్రభుత్వ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, జూలై 2 ప్రభాతవార్త**

గత ప్రభుత్వ విధానాలతో అస్తవ్యస్తంగా మారిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్‌నాయుడు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి యేడాది పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుధవారం 10వ వార్డులోని పాతకోటలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, ఇప్పటి వరకు నెరవేర్చిన హామీలను వివరించి వాటి అమలు తీరు గురించి అడిగారు. తల్లికి వందనం, రేషన్‌కార్డు, దీపం పథకం కింద మూడు సిలెండర్లు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా పథకాలు అందలేదా అని అడిగి తెలుసుకుని ప్రభుత్వం పనితీరు, సమస్యలు ఇతర అభిప్రాయాలు తెలుగుదేశం పార్టీ రూపొందించిన యాప్‌లో నమోదు చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి వెళుతున్న తెలుగుదేశం కార్యకర్తలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోందని సోమశేఖర్‌నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో బషీర్, బబ్లు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## చలో రాజమండ్రి రజకుల ఆకాంక్ష సభను విజయవంతం చేద్దాం

**- రజక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామాంజనేయులు**

**తాడిపత్రిటౌన్, జూలై 2 ప్రభాతవార్త**



రజక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామాంజనేయులు

ఈ నెల 6వతేదీ ఉదయం 10గంటలకు రాజమండ్రిలోని శ్రీవెంకటేశ్వర ఆనం కళాక్షేత్రంలో జరుగు రజకుల ఆకాంక్ష సభను విజయవంతం చేద్దామని రజక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమండ్రి రజక సేవా సంఘం అధ్యక్షులు బొమ్మదేవర శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు పొలమూరి వెంకట్రావు, పాలకమండలి రజక సంఘ పెద్దల ఆధ్వర్యంలో జరుగుతున్న రజక ఆకాంక్ష సభకు ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుండి రజక సంఘ నాయకులు, మేధావులు, ఉద్యోగ సంఘాల నాయకులు, రజక వృత్తిదారులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సభకు ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి అధ్యక్షత వహిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రజక కార్పొరేషన్ డైరెక్టర్లు, ప్రముఖులలు, రజక సంఘాల నాయకులు హాజరవుతారని ఆయన తెలియచేశారు.

## జాబ్‌కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలి - ఎంపిడిఒ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ కరుణసాగర్

**యల్లనూరు, జూలై 2 ప్రభాతవార్త**

ప్రతి పంచాయతీలో జాబ్‌కార్డ్ వున్న ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని ఎంపిడిఒ కరుణసాగర్ తెలిపారు. బుదవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ కొత్త ప్రదేశాల్లో పనులు చేయాలని, చేసిన పనుల్లో పనులు చేయరాదన్నారు. మస్టర్‌లో బినామీ పేర్లు వుండరాదన్నారు. ఎవరైతే పనులకు వస్తారో వారి పేర్లు మస్టర్‌లో వుండాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా చెక్‌డ్యాంల్లో పూడికతీత, ఇంకుడు గుంతలు, హార్టికల్చర్, హౌసింగ్ తదితర కార్యక్రమాల్లో సిబ్బంది లక్ష్యాలను సాధించాలని ఎంపిడిఒ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఒ ఓబిరెడ్డి, టిఏలు జయరాం, కుళ్లాయిస్వామి, హరనాథ్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పురుషోత్తంనాయుడు, ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం



ప్రభుత్వ పథకాల కరపత్రాలను అందచేస్తున్న నాయకులు

**యల్లనూరు, జూలై 2 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మెయిన్‌రోడ్డులో ఇంటింటికి వెళ్ళి కూటమి ప్రభుత్వం ఏడాది విజయాలను వివరిస్తూ ప్రభుత్వ పథకాల కరపత్రాలను ప్రజలకు అందచేసి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు, సర్పంచు కుళ్లాయప్పనాయుడు, టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌నాయుడు, అనిల్, మోహన్‌నాయుడు, వేణుగోపాల్‌నాయుడు, శరత్‌కుమార్‌నాయుడు, రామచంద్రరెడ్డి, పాపానాయుడు, డిష్ రాము, తదితరులు పాల్గొన్నారు.

## 5న ఓబులేసుకోనలో స్వాతినక్షత్రం పూజలు

**తాడిపత్రిరూరల్, జూలై 2 ప్రభాతవార్త**

మండలంలోని ఓబులేసుకోనలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈ నెల 5వతేదీ శనివారం స్వాతినక్షత్రం పూజలు ఘనంగా నిర్వహించన్నారు. స్వామివారి జన్మనక్ష త్రం స్వాతినక్ష త్రాన్ని పురస్కరించుకుని ఉదయం అర్చకులు యోగానందశర్మ స్వామివారికి సుప్రభాతసేవ, నవకలశ స్నపన, తిరుమంజనసేవ, తోమాలసేవ, సహస్రనామార్చానసేవ, మహా నివేదన



శాత్తుమొర్రై, మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగము, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్స వం, ప్రాకారోత్స వం, తదితర పూజా కార్య క్రమాలను శాస్రోక్తంగా నిర్వహించనున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని అర్చకులు, ఆలయ నిర్వాహకులు తెలియచేశారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం



ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

**యాడికి, జూలై 2 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులను సాధారంగా ఆహ్వానించారు. ఉపాధ్యాయులు వీరందరినీ శాలువాలతో ఘనంగా సత్కరించారు. పాఠశాలలో పదవీవిరమణ పొందిన భాస్కర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర చాలా గొప్పదని ఈ పాఠశాలను అభివృద్ధి చేయాలని పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని అమూల్యమైన సందేశం ఇచ్చారు. మండల విద్యాధికారి కాశెప్ప మాట్లాడుతూ జిల్లాలోని అతిపెద్ద పాఠశాలలో పనిచేయడం ఉపాధ్యాయుల అదృష్టమని మండలంలో మంచి ఉత్తీర్ణత శాతం తీసుకురావడానికి ప్రయత్నం చేయాలని ఉపాధ్యాయ సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సీతారామాంజనేయులు, పూర్త ప్రధానోపాధ్యాయురాలు విజయమ్మ, ఉపాధ్యాయులు నాగన్న, విశ్వనాథ్, శ్రీనివాస్‌యాదవ్, రవికుమార్, శ్రీదేవి, మంజుల, వారిస్, రామకృష్ణారెడ్డి, రియాజ్, రాజశేఖర్‌నాయుడు, రాజు, సాంబశివారెడ్డి, జయ పాల్గొన్నారు.

## మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి - ఎస్ఐ



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ రామాంజనేయరెడ్డి

**యల్లనూరు, జూలై 2 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ రామాంజనేయరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మండలంలోని బొప్పేపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గ్రామస్తులతో మాట్లాడుతూ రెండు రోజులు జరిగే మొహరం వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూసుకోవాల్సి న బాధ్యత నిర్వాహకులదే అన్నారు. అలాగే రాజకీయ కక్షలను దృష్టిలో వుంచుకొని గొడవలకు దిగడం వంటివి జరిగితే కటిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## కార్మికుల సమస్యలపై వైసీపీ నిరంతర పోరాటం

**- వైసీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబి రెడ్డి**



ముస్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న వైసీపీ ట్రేడ్ యూనియన్ నేతలు

**అనంతపురం సిటీ జులై 2. ప్రభాతవార్త**

కార్మికుల సమస్యలపై వైసీపీ నిరంతర పోరాటం చేస్తుందని వైసీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబి రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని మున్సి పల్ ఆఫీస్ వద్ద 13 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ మున్సి పల్ ఇంజనీరింగ్ కార్మికులకు వైయస్సార్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను దిగ్విజయంగా మోసం చేస్తోందని విమర్శించారు. ఎన్నికల్లో గెలవడం కోసం అలివి కాని హామీలను ఇచ్చి గేలిచిన తర్వాత వాటిని విస్మరిస్తోందన్నారు. ఎన్నికల్లో ఉద్యోగులకు కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మున్సి పల్ ఇంజనీరింగ్ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వైయస్సా ర్ ట్రేడ్ యూనియన్ అన్ని రంగాల కార్మికులు మున్సి పల్ వర్కర్స్ తో కలిసి ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సా ర్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొర్రపాడు హుస్సే న్ పీరా, జిల్లా ప్రధాన కార్యదర్శులు సంపంగి రామాంజనేయులు, ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు రాజారత్నం, రాజశేఖర్ రెడ్డి, నగర అధ్యక్షులు ఖాజా, జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ గౌడ్, జిల్లా కార్యదర్శి రషీద్ ఖాన్ , సంయుక్త కార్యదర్శి జి పుల్లారెడ్డి, నగర కార్యదర్శులు కాకర్ల శ్రీనివాసులు, వెంకట్ రెడ్డి, రామాంజనేయులు, హుస్సే న్ , శ్రీనివాసులు, నాయకులు సంగమేష్, మనీ, వెంకటేష్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం

**నంబూలపులకుంట, జులై 2, ప్రభాతవార్త**

ఈ రోజు నంబుల పూలకుంట మండలంలోని గౌకనపల్లి మరియు తూర్పునడింపల్లి పంచాయతీలలో మండల వ్యవసాయ అధికారి వి. లోకేశ్వర్ రెడ్డి ఖరీఫ్2025 సంబంధించి పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మేకల వెంకటరమణ సాగుచేసిన వేరుశనగ పొలంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముందస్తుగా విత్తిన వేరుశనగ పొలం 30 40 రోజుల పూత దశలో ఉన్నది ., రైతుల అందరితో కలిసి పొలం పరిశీలించిన పిదప ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రసం పీల్చు పురుగులతో పాటు, ఆకు ముడత పురుగు ఉండటం గమనించారు. రసం పీల్చు పురుగులైన తామర పురుగు, పేను బంక, ఆకుపచ్చదోమ తో పాటు ఆకు ముడత పురుగు ఉండటం గమనించాము. నివారణకై ఇమిడా క్లోప్రిడ్ 60 మి లీ/ 200 లీటర్ల నీటికి మరియు నొవల్యూరన్ 200 మి లీ/ 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా పొలంలో పిచికారి చేయాలి. అలాగే అక్కడక్కడ సూక్ష్మ పోషక పదార్థాలైనటువంటి జింక్ మరియు పొటాషియం లోపం ఉన్నట్టు గమనించితిమి, జింక్ లోప నివారణకై 400 గ్రాములు జింక్ సల్ఫేట్ 200 లీటర్లు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. అలాగే పొటాషియం లోప నివారణకై పొటాషియం క్లోరైడ్ 12 2 మి లీ/ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి అని తెలిపారు. అలాగే నేల ఆరోగ్యం, పచ్చిరొట్ట ఎరువుల వాడకం, పశువుల ఎరువు వాడకం, ఎరువు మరియు పురుగుమందుల యాజమాన్యం పై పూర్తి అవగాహన ఆయా రైతులలో కల్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి తో పాటు గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీకృష్ణ నాయక్, కిరణ్ కుమార్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు

## వేరుశనగ విత్తనకాయలు పంపిణీ

**నంబూలపులకుంట, జులై 2, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని స్థానిక రైతు సేవ కేంద్రం లో మంగళవారం వేరుశనగ విత్తన కాయలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు, సర్పంచ్ అంజినమ్మ మరియు మండల వ్యవసాయ అధికారి వి లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో విత్తన కాయలు పంపిణీ చేయడం జరిగింది. రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతుకు విత్తనకాయ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రైతు ఈ సబ్సిడీ కాయలను సద్వినియం చేసుకొని అధిక దిగుబడి పొందాలని తెలిపారు. ఇప్పటివరకు 1500 క్వింటాళ్లు నమోదు చేసుకున్నారు. మిగిలిన 1000 క్వింటాళ్ళు, ఇంకా నమోదు చేసుకొని రైతులు 2 రోజుల్లో సమీప రైతు సేవ కేంద్రం లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, కూటమి నాయకులు మోలా, దండే రవి, గంగశేఖర్, రెడ్డప్ప, కృష్ణ రెడ్డి రైతు సేవ కేంద్రం సిబ్బంది యుగంధర్, ధనలక్ష్మి రైతులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.జి. పాఠశాలలో ఘనంగా ఇన్వెస్ట్యుర్ ఫంక్షన్





ఎల్.ఆర్.జి. పాఠశాలలో ఇన్వెస్ట్యుర్ ఫంక్షన్ నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం కల్చరల్, జూలై 2 ప్రభాతవార్త**

బుధవారం రోజు ఎల్.ఆర్.జి. పాఠశాలలో కెప్టెన్, వైస్ కెప్టెన్స్ మరియు ప్రెఫెక్ట్లను ఎన్ను కోవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా రాప్తాడు సి.ఐ. శ్రీహర్షని, ప్రిన్సిపాల్ ఫాదర్ బొంతు ప్రసాద్ ఆహ్వానించడం జరిగింది. ఈ సంధర్భంగా ఎన్నికైన విద్యార్థులను ఉద్దేశించి శ్రీహర్ష మాట్లాడుతూ విద్యార్థి దశలో నాయకులుగా ఉన్నతమైన భావాలతో మెలగాలి. అందరినీ గౌరవించాలి. నేటి బాలలే రేపటి పౌరులు అని చెప్పారు. శ్రీహర్ష ఎంపికైన కెప్టెన్స్, వైస్‌కెప్టెన్స్ మరియు ప్రెఫెక్ట్ లకు బ్యాడ్జీలను ధరింప జేయడం జరిగింది. ఇన్వెస్ట్యుర్ ఫంక్షన్ ఎల్.ఆర్.జి. పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ బొంతు ప్రసాదు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపల్ ఫాదర్ బొంతు ప్రసాదు, కరస్పాండెంట్ శేఖర్, సిస్టర్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## ఉమ్మడి అనంతపురం జిల్లా జడ్పీ భవిష్యనిధి ఖాతా సమస్యలను వెంటనే పరిష్కరిచాలి

**- యూ.టి.ఎఫ్ నేతలు**



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**అనంతపురం న్యూటౌన్, జూలై 2 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శ్రీ సత్యసాయి జిల్లా రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ సీనియర్ నాయకులు నారాయణ స్వామి ఆధ్వర్యంలో బుధవారం అనంతపురంలోని జడ్పి కార్యాలయం నందు జడ్పిపిఎఫ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఓ షబ్బీర్ మియాజ్, విజయ భాస్కర్ రెడ్డిలకు ఉమ్మడి అనంతపురం జిల్లా ఉపాధ్యాయుల భవిష్యనిధి పే స్లిప్‌ల సమాచారం 2021 వరకు మాత్రమే అప్డేట్‌లో ఉన్నయి. అది కూడా ఓసారి డిస్ప్లే కావడం లేదు. దానిని సరిదిద్దాలని. చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాలో ఉపాధ్యాయుల యొక్క భవిష్య నిధి ఖాతాలు 2025 జూన్ వరకు అప్డేట్‌లో ఉన్నాయి. కావున మన ఉమ్మడి అనంతపురం జిల్లా ఉపాధ్యాయుల భవిష్య నిధి ఖాతాలను కూడా అప్డేట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శెట్టి పి.జయచంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి, సుధాకర్, జిల్లా కార్యదర్శి నారాయణ స్వామి పాల్గొన్నారు.

## ఆదినారాయణ సేవలు చిరస్మరణీయం



ఆదినారాయణ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, జూలై 02 ప్రభాతవార్త**

ఉపఖజానాధికారి పూజారి ఆదినారాయణ పదవీ విరమణ, ఉద్యోగ నిర్వహణలో ఆయన సేవలు చిరసమ్మర ణీయం. జిల్లా ఖజానా ఉద్యోగుల సంఘ అధ్య క్షులు శంకర్ నారాయణ, ఫరూక్, చల్లా కిషోర్ చౌదరి. అనంత పురం జిల్లా ఖజానా కార్యాలయం లో యస్‌టిఓగా 40సంవత్స రాలు ఉద్యోగాన్ని చక్కగా నిర్వహించి ఉద్యోగానికి వన్నె తెచ్చారని ఆయన పదవీ విరమణ సన్మాన సభ లో జిల్లా అధ్యక్షులు పెనుబోలు శంకర్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఫరూక్ అహమ్మద్, సెక్రటరీ మహేష్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చల్లా కిషోర్ చౌదరి, ఉపాధ్యక్షులు జగదీశ్, ఏ టి ఓ రాణి లు ప్రసంగిస్తుఆయన సేవలు కొనియాడారు ఘనంగా జిల్లా లో అన్ని సబ్ ట్రెజరీల ఉద్యోగులు పాల్గొని ఆదినారా యణ దంపతులకు సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో ఏ టి ఓ సరస్వతి పద్మనాభం, యస్ టి ఓ శ్రీనివాస్ రావు, డి శ్రీనివాసులు, సురేష్, ధనుంజయ, రాజేష్,, బోయపాటి. ఆనంతయ్య, సుమన లత, సాధిక, వసుమూర్తి యాదవ్, తిరుమల రెడ్డి, రాజశేఖర్, అమర్నాథ్ రెడ్డి, భువనేశ్వరి, విమల దేవి, లోకేష్, జిలాని, వేణుగోపాల్ యస్ టి ఓ చల్లా లక్ష్మి, షబానా పాల్గొన్నారు.

## నేడు టి కుంట్లపల్లిలో “తొలి అడుగు”

**- హాజరుకానున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి**

**ఓబుళదేవరచెరువు, జూలై 2, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం యేడాది పాలన పూర్తి చేస్తున్న తరుణంలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి నేడు(గురువారం) ఉదయం 10.30 గంటలకు మండలంలోని తుమ్మల కుంట్లపల్లిలో ఇంటింటికి కూటమి ప్రభుత ్వం అనే నినాదంతో ప్రజలతో మమేకం అవుతున్నట్లు కన్వీనర్ జయచంద్ర, ఎమ్మెల్యే పిఆర్వో సంతోష్‌రెడ్డిలు ఒక ప్రకటనలో తెలియచేశారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి వస్తున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. బాణా సంచా, పూలమాలలు, పుష్పగుచ్ఛాలు తీసుకురాకుండా విద్యార్థులకు, అనాథ పిల్లలకు ఉపయోగపడే వస్తువులు తీసుకురావాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి శ్రేణులను కోరినట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## క్యాన్సర్ వ్యాధితో బీటెక్ విద్యార్థి మృతి



విష్ణువర్ధన్(ఫైల్‌ఫోటో)

**ధర్మవరం, జూలై 2, ప్రభాతవార్త**

క్యాన్సర్ వ్యాదితో బాదపడుతూ బీటెక్ విద్యార్థి మృతిచెందిన సంఘటన బుధవారం పట్టణంలోని రాంనగర్ లో చోటుచేసుకుంది. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు రాంనగర్కు చెందిన బద్దెలశోభన్బాబు, లక్ష్మీ దంపతులు కూలిమగ్గం నేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈయన కుమారుడు విష్ణువర్ధన్(19)కు గత రెండేళ్ల నుంచి బోన్సర్ క్యాన్స్ర్ వ్యాధితో బాదపడుతున్నాడు. పలు ప్రైవేటు ఆస్పత్రిలలో చికిత్సలు పొం దుతున్నాడు. 2020 బోన్ క్యాన్సర్ ఆపరేషన్ జరిగింది. అప్పటి నుంచి నయమైం ది.2025 ఫిబ్రవరిలో మళ్లీ మొదలైంది. దీంతో బెంగుళూర్ ఆస్పత్రిలో చికిత్సలు చేయిస్తున్నారు. మంగళవారం రాత్రి క్యాన్స్ వ్యాధితో ఆ విద్యార్థి మృతిచెందినట్టు వారు తెలిపారు. కుమారుడు చనిపోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. విష్ణువర్ధన్ తిరుపతిలోని ఓ ప్రైవేటు కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం పూరీ అయింది.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కరపత్రాలు పంచుతున్న నాయకులు

**తలుపుల, జులై 2, ప్రభాతవార్త**

తెలుగు దేశ ప్రజా ప్రభుత్వంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడుతోందని మండల కన్వీనర్ ముబారక్, కార్యదర్శి జయచంద్ర పేర్కొన్నారు. శాసనసభ్యులు కందికుంట ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగులో భాగంగా మండల కేంద్రంలోని 20 బూత్ బలిజిపేటలో నాయకులు ప్రతి ఇంట గడపగడప తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దీపం పథకం, అన్న క్యాంటీన్లు, రైతు సంక్షేమం, తల్లికి వందనం, పెంచిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, పలు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఎడాదిలో చేసినది, భవిష్యత్తులో చేయబోయేది ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి, చాకలి నారాయణ, వెంగముని, లోకేశ్వర్, అలీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థులకు సీట్లు పెంచండి



వినతిపత్రం అందజేస్తున్న ఐక్య విద్యార్థి సంఘాల నేతలు

**అనంతపురం న్యూటౌన్, జులై 2 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి వారికి ఐక్య విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నేతలు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలోని క్లోజ్ అయిన వసతి గృహాలను అవసరం ఉన్న చోట అందుబాటులోకి తేవాలని అదేవిధంగా గుత్తి పట్టణంలో ప్రీ మెట్రిక్ బాలికల గృహాన్ని ఏర్పాటు చేయాలని, అనంతపురం నగరంలో ప్రీమెట్రిక్ బాలికలవసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని, పాఠశాల కళాశాలలకు అనుకూలంగా వసతి గృహాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను వసతులను కల్పించాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బిసి చక్రధర్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అమర్ యాదవ్, బిసి ఐక్యవేదిక అధ్యక్షుడు అశ్వర్థ పార్థు, నరేష్, తేజ, అంజి తదితరులు పాల్గొన్నారు

## తమ కుమార్తె కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు

**తనకల్లు, జూలై 2 ప్రభాతవార్త**



మల్లీశ్వరి (ఫైల్‌ఫోటో)

తమ కుమార్తె మల్లీశ్వరి (22) కనిపించడంలేదని తనకల్లు మండలం పూలకుంటపల్లి గ్రామానికి చెందిన మల్లీశ్వరి కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మల్లీశ్వరికి నాలుగు సంవత్స రాల క్రితం కర్ణాటక రాష్ట్రం చింతామణి తాలూకాలోని బిజీగనహళ్లి గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం జరిపించడం జరిగిందన్నారు. ఆమెకు ఒక కుమారుడు వున్నాడు. మల్లీశ్వరి గత మే నెల 20వతేదీన పుట్టినిళ్లు అయిన పూలకుంటపల్లికి వచ్చిందన్నారు. అనంతరం ఆమె ఆసుపత్రిలో చూపించుకోవాలని చెప్పి గత నెల జూన్ 12వతేదీన మొలకలచెరువుకు వెళ్లిందన్నారు. అయితే ఇంటికి తిరిగి రాలేదన్నారు. దీంతో బంధువులు, చుట్టుపక్కల ప్రదేశాల్లో విస్తృతంగా గాలించినా ఆమె ఆచూకీ లభించలేదన్నారు. ఈ నేపథ్యంలో ఆమె తల్లి రమాదేవి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మల్లీశ్వరి ఆచూకీ తెలిసిన వారు 9346917118కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ గోపి తెలిపారు.

## సమగ్రశిక్ష ఉద్యోగులకు కౌన్సిలింగ్



కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, జూలై 2 ప్రభాతవార్త**

నగర శివారులోని సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారము కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, అంతర్ జిల్లాల ఉద్యోగుల బదిలీల కౌన్సిలింగ్‌ను నిర్వహించారు. ఏపిసి శైలజ, డివైఈఓ శ్రీనివాసరావు, పర్యవేక్షకులు ఇక్బాల్ అహ్మద్, జిసిడిఓ కవిత కలిసి కౌన్సిలింగ్ నిర్వహించారు. 128 మంది ఉద్యోగులు బదిలీలకు దరఖాస్తు చేసుకోగా... అందులో 45 మంది అభ్యర్థులు బదిలీ కోసం ఆప్షన్ కోరుకోవడం జరిగింది. 58 మంది నాట్ అప్టేడ్, 28 అభ్యర్థులు ఆబ్సెంట్ కావడం జరిగిందని ఏపిసి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్లు దుర్గ, సురేష్ నాయక్, అసిస్టెంట్ ఏఎంఓ ఫణిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

